COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 23 డిసెంబర్, 2021

**విద్యుత్ శ్లాబుల్లో మార్పుతో ప్రజలపై 900 కోట్లు భారం.**
**శ్లాబుల మార్పు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.**

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శ్లాబుల్లో మార్పులు చేసి 919 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేస్తున్న వార్త వచ్చింది. తక్కువ ఆదాయం వచ్చేవారికి తక్కువ విద్యుత్ చార్జీలు, ఎక్కువ ఆదాయం వచ్చేవారికి ఎక్కువ విద్యుత్ చార్జీలు విధానం ఇప్పటిదాకా అమల్లో ఉన్నది. నరేంద్ర మోడీ విద్యుత్ చట్టానికి సవరణ ప్రతిపాదించడం, దాన్ని జగన్మోహనరెడ్డి వేగంగా అమలుచేయడానికి ప్రయత్నించడంలో భాగంగా ఈ రోజు ప్రజల మీద భారాలు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నది. ఈ వైఖరిని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖండిస్తున్నది. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది.

జిఎస్‌టి రాక ముందు తక్కువ ఆదాయం వచ్చే వారు తక్కువ పన్ను, ఎక్కువ ఆదాయం వచ్చేవారు ఎక్కువ పన్ను చెల్లించే విధానం అమల్లో ఉండేది. ఇప్పుడు పన్నుల విధానం మారిపోయింది. సామాన్యులపైనే ఎక్కువ భారం పడుతోంది. విద్యుత్ రంగంలో కూడా చట్ట సవరణతో తక్కువ ఆదాయం వచ్చే వారి మీద భారాలు మోపే విధానాన్నే జగన్‌మోహన్ రెడ్డి చేపట్టడం సరైంది కాదు. రాష్ట్రానికి ద్రోహం చేసే బిజెపి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం బలపర్చడాన్ని ఖండిస్తున్నాము. ప్రజలకు రాయితీలు కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేస్తున్నది.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి